క్లుప్తంగా

వర్సిటీల నిర్వీర్యానికి కుట్ర

కేయూ క్యాంపస్: కాకతీయ యూనివర్సిటీలో విద్యార్థి జేఏసీ ఆధ్వర్యంలో విద్యార్థులు చేపట్టిన మహాధర్నాను అణిచివేయడాన్ని కాకతీయ యూనివర్సిటీ టీచర్స్ అసోసియేషన్ ఖండిస్తోందని సంఘం అధ్యక్ష, కార్యదర్శులు ప్రొఫెసర్ టి.శ్రీనివాస్, డాక్టర్ మామిడాల ఇస్తారి బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం వారు మాట్లాడుతూ వర్సిటీల నిర్వీర్యానికి కుట్ర జరుగుతోందని, విద్యార్థి నాయకులను అరెస్టు చేయడం సరికాదని సూచించారు. తెలంగాణలో విద్యారంగం నిర్లక్ష్యానికి గురవుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని అన్ని వర్సిటీల్లో అసిస్టెంట్ ప్రొఫెసర్ల భర్తీని నిలిపివేశారని తెలిపారు. పాత పద్ధతిలోనే వర్సిటీల్లో నియామకాలు చేపట్టాలని కోరారు.

నైపుణ్యాలు పెంచుకోవాలి



విద్యారణ్యపురి: విద్యార్థులు చదువుతో పాటు నైపుణ్యాలు పెంచుకోవాలని వాసవి క్లబ్స్ డిస్ట్రిక్ట్ రీజియన్ చైర్మన్ డాక్టర్ పృథ్వీరాజ్ సూచించారు. వాసవి క్లబ్ ప్రతాపరుద్ర క్లబ్ అధ్యక్షుడు లెఫ్టినెంట్ రాజశేఖరం అధ్యక్షతన గోపాల్‌పూర్‌లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. కోవిడ్ అనంతరం డిజిటల్ సాధనాల వాడకం పెరిగిన నేపథ్యంలో విద్యార్థులు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. అనంతరం విద్యార్థులకు బ్యాగులు, నోట్ పుస్తకాలు, స్టేషనరీ అందించారు. కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి తేరాల రమేష్, కోశాధికారి ఉప్పుల శివకుమార్, సత్యనారాయణ రావు, సీతారాములు, బొడ్ల మోహన్, వెంకట్, నరసింహం, విశ్వనాథ్, ఇన్‌చార్జ్ హెచ్‌ఎం సుచరిత, సుధాకర్, విద్యార్థులు పాల్గొన్నారు.

గ్రంథాలయాల్లో సమస్యల తిష్ట



హన్మకొండ చౌరస్తా: జిల్లా కేంద్రంలోని పలు గ్రంథాలయాల్లోని సమస్యల పరిష్కారానికి గ్రంథ పాలకులు చొరవ చూపాలని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఏనుగుల రాకేష్‌రెడ్డి కోరారు. హనుమకొండలోని జిల్లా గ్రంథాలయాన్ని బుధవారం సందర్శించి పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుద్యోగులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లైబ్రరీలో కనీస సౌకర్యాలు లేక అభ్యర్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వాపోయారు.

మెట్టుగుట్టపై ప్రత్యేక పూజలు

మడికొండ: శ్రీరామనవమి ఉత్సవాల్లో భాగంగా మెట్టు రామలింగేశ్వర స్వామి దేవాలయ ఆవరణలోని సీతారామచంద్రస్వామి దేవాలయంలో బుధవారం ఉదయం స్వామివారికి పంచామృతాభిషేకం, మంత్రపుష్పం, తీర్థప్రసాద వితరణ, నిర్వహించారు. సాయంత్రం శ్రీరామ మూలమంత్రహోమం, ధ్వజారోహణ, అగ్నిప్రతిష్టాపన, బలిహరణ, నీరాజన మంత్రపుష్పం వంటి పూజలు జరిపించారు. కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహణాధికారి శేషభారతి, చైర్మన్ దువ్వ నవీన్, అర్చకులు పరాశరం విష్ణువర్ధనచార్యులు, అభిలాష్‌శర్మ, సత్యనారాయణశర్మ పాల్గొన్నారు. మెట్టుగుట్టపై శ్రీరామనవమికి అన్ని ఏర్పాట్లు చేసినట్లు చైర్మన్ నవీన్ ఒక ప్రకటనలో తెలిపారు.

శివనగర్ ఆలయంలో..

ఖిలా వరంగల్: వరంగల్ శివనగర్‌లోని సీతారామచంద్ర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు జరిగాయి. శ్రీరామనవమిని పురస్కరించుకుని బుధవారం సాయంత్రం ఆలయ ప్రధాన పూజారి వెంకటేశ్వరచార్యుల ఆధ్వర్యంలో సీతారామచంద్రస్వామి అభిషేకాలు, అర్చనలు చేశారు. స్వామివార్లను దర్శించుకున్న భక్తులకు ఆలయ అభివృద్ధి కమిటీ ప్రతినిధులు తీర్థ ప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో నరేందర్, మంచాల కృష్ణమూర్తి, శ్రీరాం రాజేష్ పాల్గొన్నారు.

దేవతామూర్తుల ఊరేగింపు

కాజీపేట: కాజీపేట రైల్వే దేవాలయాల సముదాయంలోని సీతారామలక్ష్మణ సమేత ఆంజనేయ స్వామి దేవాలయంలోని ఉత్సవ మూర్తులను పట్టణ పురవీధుల్లో ప్రత్యేక వాహనంపై భక్తులు ఊరేగించారు. ఆలయ ప్రధాన పూజారి అర్వపల్లి ఆంజనేయశాస్త్రి ఆధ్వర్యంలో ఉత్సవ విగ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహించి విష్ణుపురి, సోమిడి, రహమత్‌నగర్, బాపూజీనగర్, రైల్వేక్వార్టర్స్‌లో ఊరేగించారు.

మహావిష్ణువు అవతారంలో శివుడు

కాజీపేట: కాజీపేటలోని భ్రమరాంబిక మల్లికార్జున స్వామి దేవాలయంలో మహాశివుడిని మహావిష్ణువు అవతారంలో బుధవారం అలంకరించారు. ఆలయ ప్రధాన అర్చకుడు అయినవోలు ప్రవీణ్‌కుమార్ శర్మ ఆధ్వర్యంలో శివుడిని విష్ణు రూపంలో అలంకరించారు.

మట్టెవాడ సీఐగా వెంకటేశ్వర్లు

వరంగల్ క్రైం: మట్టెవాడ పోలీస్‌స్టేషన్ ఇన్‌స్పెక్టర్‌గా ఎన్.వెంకటేశ్వర్లును నియమిస్తూ వరంగల్ పోలీస్ కమిషనర్ రంగనాథ్ ఉత్తర్వులు జారీ చేశారు. టాస్క్‌ఫోర్స్ విభాగంలో ఇన్‌స్పెక్టర్‌గా పనిచేస్తున్న వెంకటేశ్వర్లును మట్టెవాడకు సీపీ బదిలీ చేశారు.

రాములోరి కల్యాణానికి ఆలయాలు ముస్తాబు



ఖిలా వరంగల్: విశ్వనాథకాలనీలో ఆలయంలో ఏర్పాటు చేసిన చలువ పందిళ్లు



కాశిబుగ్గ: ముస్తాబైన కాశిబుగ్గ ఓసిటీ రోడ్డులోని సీతారామాంజనేయ స్వామి దేవాలయం



కాజీపేట రూరల్: రాములోరి కల్యాణానికి ముస్తాబైన రైల్వే ఆలయ సముదాయం

కాజీపేట: గురువారం జరగనున్న సీతారాముల కల్యాణానికి నగరవ్యాప్తంగా ఆలయాలు ముస్తాబయ్యాయి. శ్రీరామ నవమికి బాపూజీనగర్‌లో వెంకటలక్ష్మి కూరగాయల మార్కెట్‌లోని ఆంజనేయస్వామి ఆలయం, జూబ్లీమార్కెట్‌లో అభయ ఆంజనేయస్వామి ఆలయం, దర్గా కాజీపేటలోని రామాలయం, ప్రశాంత్‌నగర్‌లోని సీతారామాలయం, శ్వేతార్క మూలగణపతి దేవాలయం ముస్తాబయ్యాయి. ఈమేరకు ఆలయాల్లో ఉత్సవ మూర్తులకు వేద పండితులు పంచామృతాలతో బుధవారం ప్రత్యేక స్నపనం నిర్వహించారు.

ఖిలా వరంగల్‌లో..

ఖిలా వరంగల్: ఖిలా వరంగల్‌తోపాటు శివనగర్‌లోని సీతారామచంద్ర స్వామి, రంగశాయిపేట దేవాలయంలో రాములోరి కల్యాణానికి సర్వం సిద్ధమైంది. గురువారం ఉదయం సీతారాముల కల్యాణం చేసేందుకు ఆలయ కమిటీలు నిర్ణయించాయి. ఈమేరకు ఆయా ఆలయాలను ముస్తాబు చేశారు. అలాగే, శంభునిపేట విశ్వనాథ్‌కాలనీలోని అభయాంజనేయ స్వామి దేవాలయంలో సీతారామ చంద్రస్వామి కల్యాణం వేడుకలకు ఏర్పాటు చేశారు. ఆలయ కమిటీ చైర్మన్ కర్ని రవీందర్ ఆధ్వర్యంలో అంతా సిద్ధం చేశారు.

వరంగల్ ఓసిటీలో..

కాశిబుగ్గ: సీతారాముల కల్యాణానికి కాశిబుగ్గ ఓసిటీ రోడ్డులోని సీతారామాంజనేయ స్వామి దేవాలయం ముస్తాబైంది. గురువారం ఉదయం వేడుకలు ప్రారంభమై మధ్యాహ్నం 12.06 గంటలకు కల్యాణం వైభవంగా జరిపించేందుకు ఆలయ కమిటీ సభ్యులు అన్ని ఏర్పాట్లు చేశారు. అనంతరం, ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఆలయ ఆవరణలో అన్నప్రసాద వితరణ ఉంటుందని చెప్పారు.

కాజీపేట రైల్వే ఆలయ కాంప్లెక్స్‌లో..

కాజీపేట రూరల్: కాజీపేట జంక్షన్‌లో పురాతన రైల్వే ఆలయ సముదాయం సీతారామ కల్యాణానికి సిద్ధమైంది. వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు రైల్వే ఆలయ కమిటీ ఏర్పాటు చేశారు. భక్తులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటున్నట్లు ఆలయ కమిటీ సెక్రటరీ పెసరు భాస్కర్‌రావు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ప్రధాన అర్చకుడు అర్వపల్లి ఆంజనేయశాస్త్రి, సత్యనారాయణ ఆధ్వర్యంలో కల్యాణం జరిపేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు వివరించారు. 30 దంపతుల జంటలు కల్యాణంలో పాల్గొంటాయని తెలిపారు.

ప్రశ్నించినందుకే రాహుల్‌పై 'అనర్హత వేటు'



మాట్లాడుతున్న నమిండ్ల శ్రీనివాస్

హసన్‌పర్తి: కేంద్ర ప్రభుత్వ అవినీతిని ప్రశ్నించినందుకే రాహుల్‌గాంధీపై కేంద్రం అనర్హత వేటు వేసిందని కాంగ్రెస్ వర్ధన్నపేట నియోజకవర్గ కోఆర్డినేటర్ నమిండ్ల శ్రీనివాస్ విమర్శించారు. ఈమేరకు కాంగ్రెస్ హసన్‌పర్తి మండలశాఖ ఆధ్వర్యంలో హసన్‌పర్తిలో బుధవారం ఒక్కరోజు దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ గాంధీ కుటుంబాన్ని బీజేపీ సర్కార్ అనేక విధాలుగా ఇబ్బందులకు గురి చేస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తిరుపతి, డివిజన్ అధ్యక్షులు కిరణ్, ఆరెల్లి వెంకటస్వామి, దేవస్థాన మాజీ చైర్మన్ జన్ను రవి, మాజీ సర్పంచ్ పుల్లా రవీందర్, కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శులు తోకల లక్ష్మారెడ్డి, బాబురావు, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చరణ్ గ్రామశాఖ అధ్యక్షురాలు గాంధీ తదితరులు పాల్గొన్నారు.

దోచుకోవడం.. దాచుకోవడమే వారి పని



యాత్ర చేస్తున్న జంగా రాఘవరెడ్డి

హన్మకొండ: ప్రజా ఆస్తులను దోచుకోవడం.. దాచుకోవడమే బీఆర్‌ఎస్ ప్రభుత్వ పెద్దల పని అని డీసీసీబీ మాజీ చైర్మన్ జంగా రాఘవరెడ్డి ధ్వజమెత్తారు. హాథ్ సే హాథ్ జోడో యాత్రలో భాగంగా 59వ డివిజన్ పరిధి సుబేదారిలోని రెడ్‌క్రాస్ నుంచి ప్రారంభమైన యాత్ర.. అలీపుర, కనకదుర్గ కాలనీ, ఎక్సైజ్ కాలనీ, భవానినగర్, కేయూ ఎంప్లాయీస్ కాలనీ మీదుగా ఇందిరానగర్ వరకు బుధవారం సాగింది. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి ప్రజలను జంగా కలుస్తూ రాహుల్ సందేశాన్ని వివరించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నగర మాజీ అధ్యక్షుడు కట్ల శ్రీనివాస్ రావు, కార్పొరేటర్లు విజయశ్రీ,, జక్కుల రవీందర్ యాదవ్, నాయకులు రజాలీ, చంద్రయ్య, తొట్ల రాజు యాదవ్, గురప్ప కోటేశ్వర్, బోయిని కుమార్‌యాదవ్, రంగనాథ్ పాల్గొన్నారు.

ఫాసిస్టు విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమం



సమావేశంలో మాట్లాడుతున్న ఉపేందర్‌రెడ్డి

వరంగల్ చౌరస్తా: బీజేపీ ఫాసిస్టు విధానాలకు వ్యతిరేకంగా ప్రజలు ఉద్యమించాలని ఎంసీపీఐ (యూ) పొలిట్ బ్యూరో సభ్యుడు వల్లెపు ఉపేందర్ రెడ్డి పిలుపునిచ్చారు. వరంగల్ అండర్ బ్రిడ్జికి సమీపంలోని పార్టీ హనుమకొండ జిల్లా కమిటీ సమావేశం భూమయ్య అధ్యక్షతన బుధవారం జరిగింది. ఈ సందర్భంగా ఉపేందర్‌రెడ్డి మాట్లాడుతూ దేశ సంపదను అదాని, అంబానీలకు కేంద్రం దోచి పెడుతోందని ఆరోపించారు. నిత్యావసరాల ధరలు పెంచుతూ పేద, మధ్య తరగతి ప్రజలను ముప్పుతిప్పలు పెడుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి హంస రెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యులు నీల రవీందర్, మాస్ సావిత్రి, జిల్లా కమిటీ సభ్యులు రమేష్, బుచ్చయ్య, భద్రయ్య, తిరుపతి, రాజేశ్వర్ రావు, బాపురావు తదితరులు పాల్గొన్నారు.

5న 'చలో ఢిల్లీ'

హన్మకొండ చౌరస్తా: వచ్చే నెల 5వ తేదీన న్యూఢిల్లీలో జరగనున్న మజ్దూర్ కిసాన్ సంఘర్ష్ ర్యాలీకి జిల్లాలోని కార్మికులు పెద్ద సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు సారంగపాణి పిలుపునిచ్చారు. ఈమేరకు హనుమకొండలోని అశోక జంక్షన్‌లో వాల్‌పోస్టర్లను బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులకు రూ.26 వేల కనీస వేతనం ఇవ్వాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సుబ్రహ్మణ్యం, భద్రయ్య, సునీల్, సంజీవ్, రాజు, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

15న శోభారాణి యాదిసభ



కరపత్రం ఆవిష్కరిస్తున్న ఐక్యవేదిక నిర్వాహకులు

హన్మకొండ కల్చరల్: ఇటీవల మృతి చెందిన జిల్లాకు చెందిన సామాజిక రచయిత్రి, అధ్యాపకురాలు డాక్టర్ కందాల శోభారాణి యాదిసభ ఏప్రిల్ 15న హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞానభవన్‌లో వరంగల్ రచయితల సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో జరగనుంది. ఈ సందర్భంగా హనుమకొండలోని కాళోజీ జంక్షన్‌లో యాదిసభ కరపత్రాన్ని మంగళవారం సాయంత్రం ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఐక్యవేదిక కన్వీనర్ నల్లెల్ల రాజయ్య, రాజేంద్రప్రసాద్, కుమారస్వామి, శంకర్‌రావు, సంపత్‌కుమార్, అనిల్, గణేశ్, రోజా పాల్గొన్నారు.

చిరుధాన్యాల వినియోగంతో ఆరోగ్యం



మాట్లాడుతున్న కార్పొరేటర్ నాగేశ్వర్‌రావు

మడికొండ: ఆహారంలో చిరుధాన్యాలను తీసుకోవడం ద్వారా ఆరోగ్యంగా ఉండవచ్చని అంగన్‌వాడీ టీచర్ శారద అన్నారు. పోషణ్ పక్వాడ కార్యక్రమంలో భాగంగా రాంపూర్ అంగన్‌వాడీ కేంద్రంలో చిరుధాన్యాలపై బుధవారం అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వీఓ నడిపెల్లి శ్రీలత, ఆశవర్కర్లు, కిషోర బాలికలు, గర్భిణులు, బాలింతలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

మిల్లెట్ ఇయర్‌ను పాటిద్దాం

కాజీపేట అర్బన్: చిరుధాన్యాలను ఆహారపు అలవాటుగా మార్చుకునేందుకు ప్రభుత్వం ప్రకటించిన మిల్లెట్ ఇయర్‌ను ప్రతీఒక్కరు తప్పకుండా పాటించాలని 45వ డివిజన్ కార్పొరేటర్ ఇండ్ల నాగేశ్వర్‌రావు తెలిపారు. కాజీపేట మండలం కడిపికొండలోని జెడ్పీహెచ్‌ఎస్ పాఠశాల ఆవరణలోని అంగన్‌వాడీ కేంద్రంలో బుధవారం ఏర్పాటు చేసిన పోషణ పక్షంలో భాగంగా చిరుధాన్యాల ప్రదర్శనను నాగేశ్వర్‌రావు ప్రారంభించి మాట్లాడారు.

సిట్టింగ్ జడ్జితో విచారణ చేపట్టాలి



దీక్షలో కూర్చున్న నాయకులు, నిరుద్యోగులు

హన్మకొండ: టీఎస్‌పీఎస్సీ ప్రశ్నపత్రాల లీకేజీపై హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని ఏబీవీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మాచర్ల రాంబాబు డిమాండ్ చేశారు. హనుమకొండలోని అంబేడ్కర్ విగ్రహం కూడలిలో బుద్ధ విగ్రహం వద్ద ఏబీవీపీ ఆధ్వర్యంలో బుధవారం నిరుద్యోగ దీక్ష చేశారు. ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ టీఎస్‌పీఎస్సీ బోర్డును రద్దుచేసి పూర్తిగా ప్రక్షాళన చేయాలని సూచించారు. ప్రశ్నపత్రాల లీకేజీపై సీఎం కేసీఆర్ స్పందించకపోవడం దుర్మార్గమని విమర్శించారు. బోర్డును రద్దుచేయకపోవడం వెనుకాల ప్రభుత్వ పెద్దల హస్తం ఉందని ఆరోపించారు. దీక్షలో ఏబీవీపీ నాయకులు డాక్టర్ పెరుగు శ్యామ్, గౌడ రాజేందర్, కుంట హర్షవర్ధన్, నిమ్మల రాజేష్, ఆరెపల్లి సుజిత్, గట్టు ప్రశాంత్, కొలిపాక వంశీ, తాళ్లపల్లి అరుణ్, క్రాంతి పాల్గొన్నారు.

'రాహుల్ జీ మేరా ఘర్.. ఆప్ కా ఘర్'

నయీంనగర్: కేంద్ర ప్రభుత్వం కుట్రపూరితంగా పార్లమెంట్ నుంచి రాహుల్ గాంధీ ఇల్లు ఖాళీ చేయించిన నేపథ్యంలో 'నా ఇల్లు.. మీ ఇల్లు' అని రాహుల్‌గాంధీని తన ఇంటికి హనుమకొండ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు నాయిని రాజేందర్‌రెడ్డి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాహుల్ గాంధీ తమ గుండెల్లో ఉన్నారని, 130 కోట్ల ప్రజానీకం తలుపులు రాహుల్‌గాంధీకి తెరిచే ఉంటాయని అన్నారు. కార్యక్రమంలో ఎం డి.అంకూస్, పల్లె రాహుల్‌రెడ్డి, బొంత సారంగం, పల్లకొండ సతీష్, వల్లపు రమేష్ పాల్గొన్నారు.

సభకు అనుమతివ్వకపోవడం దారుణం

కేయూ క్యాంపస్: కాకతీయ యూనివర్సిటీలో విద్యార్థి సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న సభకు అనుమతిచ్చినట్టే ఇచ్చి అనుమతి లేదనటంలో మతలబు ఏంటో సమాధానం చెప్పాలని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు నాయిని రాజేందర్‌రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

బాధితుడికి పరామర్శ

కాజీపేట: ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి ఇంటి వద్ద చికిత్స పొందుతున్న కాజీపేట 62వ డివిజన్ రహమత్‌నగర్ కాలనీలోని రిటైర్డ్ ఉద్యోగ సంఘం నాయకుడు, గంగపుత్ర సంఘం జిల్లా అధ్యక్షుడు పాక ఓంప్రకాష్‌ను రాజేందర్ రెడ్డి బుధవారం పరామర్శించారు. ఓంప్రకాష్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.

రంజాన్ ఉపవాస దీక్షతో దానగుణం



ఇఫ్తార్ విందులో జబ్బార్, సాంబయ్య, తదితరులు

ఖిలా వరంగల్: భక్తిశ్రద్ధలతో జరుపుకునే రంజాన్ ఉపవాస దీక్షతో సేవ, దానగుణం మరింతగా అలవడుతాయని తవక్కల్ వెల్ఫేర్ సొసైటీ ఉమ్మడి వరంగల్ జిల్లా చైర్మన్, ఈద్గా ఉపాధ్యక్షుడు ఎంఏ.జబ్బార్, ఎస్సై సాంబయ్య, సామాజికవేత్త కొండ్రెడ్డి నవీన్ రెడ్డి తెలిపారు. మత సామరస్యానికి రంజాన్ పర్వదినం ప్రతీక అని పేర్కొన్నారు. వరంగల్ ఫోర్ట్ రోడ్డులోని ఈద్గా మసీదులో జబ్బార్, ఈద్గా అభివృద్ధి కమిటీ బాధ్యులు ఆధ్వర్యంలో ఉపవాస దీక్షలో ఉన్న ముస్లింలకు బుధవారం సాయంత్రం ఇఫ్తార్ విందు ఇచ్చారు. అంతకుముందు ఈద్గా మసీదులో జబ్బార్ ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను ఎస్సై సాంబయ్య ప్రారంభించారు. కార్యక్రమంలో చాంద్‌పాషా, ఎండి.ఫసీ, అమ్జద్, హసన్ అలీబేగ్, ఎండి.ముగ్దుం, ముషాక్, ఎస్‌కే.సాధిక్, ఫిరోజ్, నసీర్, దస్తగిరి, యాకూబ్ తదితరులు పాల్గొన్నారు.

రేపు బీజేపీ జిల్లా కార్యాలయం ప్రారంభం

కాశోజీ సెంటర్: ధర్మారం–నర్సంపేట రోడ్డులో బీజేపీ జిల్లా నూతన కార్యాలయ భవనాన్ని ఈనెల 31న పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా వర్చువల్‌గా ప్రారంభిస్తారని పార్టీ జిల్లా అధ్యక్షుడు కొండేటి శ్రీధర్ తెలిపారు. వరంగల్ శివనగర్‌లోని పార్టీ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. 31న ఉదయం 6–30 గంటలకు నవగ్రహ, గణపతి పూజ, లక్ష్మీగణపతి హోమం, వాస్తుపూజ నిర్వహించి.. 12–30 గంటలకు కార్యాలయాన్ని నడ్డా ప్రారంభిస్తారని తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, ఎమ్మెల్యే ఈటల రాజేందర్, పార్టీ జిల్లా ఇన్‌చార్జ్ శ్రీనివాస్ గౌడ్ పాల్గొంటారని తెలిపారు. సమావేశంలో ఉమ్మడి జిల్లా మాజీ అధ్యక్షుడు ఎడ్ల అశోక్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి బాకం హరిశంకర్, ఉపాధ్యక్షుడు కనుకుంట్ల రంజిత్, కిసాన్ మోర్చా నాయకుడు మల్లాడి తిరుపతిరెడ్డి పాల్గొన్నారు.

సింగరాచార్యకు నివాళి



కేయూలో మైక్రో బయాలజీ విభాగంలో సింగరాచార్యకు నివాళులర్పిస్తున్న విద్యార్థులు

కేయూ క్యాంపస్: కాకతీయ యూనివర్సిటీ మైక్రో బయాలజీ విభాగం రిటైర్డ్ ప్రొఫెసర్ సింగరాచార్య మృతికి వీసీ తాటికొండ రమేష్, రిజిస్ట్రార్ శ్రీనివాస్‌రావు బుధవారం సంతాపం తెలిపారు. హనుమకొండలోని టీచర్స్‌కాలనీలో సింగరాచార్య భౌతికకాయానికి మాజీ రిజిస్ట్రార్ సదానందం, రిటైర్డ్ ప్రొఫెసర్లు గిరీషం, వడ్డె రవీందర్, కాంట్రాక్టు అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ వెంకటగోపినాథ్, గతంలో సింగరాచార్య పర్యవేక్షణలో పీహెచ్‌డీ పూర్తి చేసిన పరిశోధకులు నివాళులర్పించారు. కేయూలోని మైక్రో బయాలజీ విభాగంలో సింగరాచార్య కు విద్యార్థులు శ్రద్ధాంజలి ఘటించారు.

విద్యార్థులు ఒత్తిడికి గురికావొద్దు



పాఠశాలలో టీవీని ప్రారంభిస్తున్న కార్పొరేటర్

కాశిబుగ్గ: విద్యార్థులు ఎలాంటి ఒత్తిడికి గురికాకుండా పదవ తరగతి పరీక్షలు రాయాలని 35వ డివిజన్ కార్పొరేటర్ సోమిశెట్టి ప్రవీణ్ సూచించారు. శివనగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎం కె.శ్రీధర్ అధ్యక్షతన పదవ తరగతి విద్యార్థులకు బుధవారం వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆయన మాట్లాడుతూ ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాయాలని చెప్పారు. అనంతరం, ఉపాధ్యాయుడు తోట సత్యనారాయణ తండ్రి తోట లింగమూర్తి జ్ఞాపకార్థం విద్యార్థులకు పంపిణీ చేసిన జామెట్రీ బాక్సులు, స్కేళ్లను అందజేశారు.

మన బస్తీ – మన బడి కార్యక్రమంలో భాగంగా శివనగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు ప్రభుత్వం అందజేసిన రూ.లక్షా 50వేల విలువైన ఎల్‌ఈడీ టీవీ, కంప్యూటర్‌ను కార్పొరేటర్ సోమిశెట్టి ప్రవీణ్ బుధవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం శ్రీనివాస్, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

సంక్షిప్తంగా

కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలి

వరంగల్ రూరల్: ఏప్రిల్ 3వ తేదీ నుంచి జరిగే పదో తరగతి పరీక్షల నిర్వహణకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి కలెక్టర్లను ఆదేశించారు. హైదరాబాద్ నుంచి మంత్రి పరీక్షల నిర్వహణపై విద్యాశాఖ కార్యదర్శి వాకాటి కరుణ, పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ దేవసేన తదితరులతో కలిసి బుధవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ శ్రీవత్స మాట్లాడుతూ జిల్లాలో పరీక్షల నిర్వహణకు 56 కేంద్రాలు ఏర్పాటు చేశామని, 9,728 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నట్లు తెలిపారు. పరీక్ష కేంద్రాల్లో ఎటువంటి సమస్యలు తలెత్తకుండా ఇప్పటికే సమావేశాలు నిర్వహించి దిశానిర్దేశం చేశామన్నారు. వీసీలో డి.వాసంతి, డీఎంహెచ్‌ఓ డాక్టర్ కాజీపేట వెంకటరమణ, నర్సంపేట, వర్ధన్నపేట మున్సిపల్ కమిషనర్లు, అధికారులు పాల్గొన్నారు.

కంటి వెలుగు ప్రారంభం

కాజీపేట: కాజీపేట 63వ డివిజన్ అంబేడ్కర్ కమ్యూనిటీ హాల్‌లో కంటి వెలుగు శిబిరాన్ని కార్పొరేటర్ విజయశ్రీ బుధవారం ప్రారంభించారు. ఏప్రిల్ 30వ తేదీ వరకు కొనసాగనున్న శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో డాక్టర్ మధులత, డాక్టర్ బి.మాధవి, మల్లేశం, పి.జ్యోతి, వినోద, స్వరూప, రూప, లలితతో పాటు ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

శాస్త్రీయ జిజ్ఞాసే పరిశోధనలకు మూలం

ఖిలా వరంగల్: విద్యార్థులు ఆధునిక శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని, శాస్త్రీయ జిజ్ఞాసే పరిశోధనలకు మూలమని ట్రస్మా స్టేట్ అడ్వైజర్ కొమ్మినేని భూపాల్‌రావు, డిస్ట్రిక్ అడ్వైజర్ ఆడెపు శ్యామ్, కార్పొరేటర్ మరిపెల్లి రవి అన్నారు. కరీమాబాద్ రోడ్డులో న్యూకొటిల్య హైస్కూల్‌లో కరస్పాండెంట్ కోడం శ్రీధర్, ప్రధానోపాధ్యాయురాలు కోడం సబిత ఆధ్వర్యంలో బుధవారం సైన్స్‌ఫెయిర్ నిర్వహించారు. కార్యక్రమంలో టస్మా ప్రతినిధులు బి.వెంకటేశ్వర్లు, టి.జ్ఞానేశ్వర్‌సింగ్, బిల్లా రవి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వికాస్ హైస్కూల్‌లో ఎడ్యు ఫెయిర్

హన్మకొండ చౌరస్తా: హనుమకొండ రెడ్డికాలనీలోని వికాస్ మాస్టర్జీ హైస్కూల్‌లో ఎడ్యు ఫెయిర్‌లో భాగంగా విద్యార్థులు ఎగ్జిబిట్లను బుధవారం ప్రదర్శించారు. ఎడ్యుఫెయిర్‌ను మాస్టర్జీ విద్యా సంస్థల అకాడమిక్ కోఆర్డినేటర్ వీవీ భరత్‌కుమార్ ప్రారంభించారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపల్ రాగివాణి, ఉపాధ్యాయులతో కలిసి ప్రదర్శనలను తిలకించారు. ఎడ్యుఫెయిర్ నిర్వాహకులు, విద్యార్థులను మాస్టర్జీ విద్యాసంస్థల చైర్మన్ సంగంరెడ్డి సుందర్‌రాజ్‌యాదవ్ అభినందించారు. కార్యక్రమంలో స్కూల్ అడ్మినిస్ట్రేటివ్ అధికారి కక్కెర్ల నాగరాజు ఉపాధ్యాయ, సిబ్బంది పాల్గొన్నారు.

డిజిటల్ ఎకో సిస్టమ్‌పై అవగాహన

హసన్‌పర్తి: హసన్‌పర్తి మండలం అన్నాసాగరంలోని సుమతిరెడ్డి మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో 'ఇండియా డిజిటల్ ఎకో సిస్టమ్ ఆర్కిటెక్చర్' అనే అంశంపై అధ్యాపకులకు బుధవారం అవగాహన కల్పించారు. ముఖ్యఅతిథిగా నల్లమల్ల ఇంజనీరింగ్ కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎస్.దివ్య పాల్గొని డిజిటల్ ఎకో సిస్టమ్ ప్రాధాన్యతను వివరించారు. అనంతరం అతిథులను సన్మానించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రాజశ్రీరెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కేఎల్ యూనివర్సిటీ ప్రొఫెసర్ విజయ్‌కుమార్, అధ్యాకులు డాక్టర్ సుదర్శన్, డాక్టర్ శ్రీవాణి, ఏట వేణుగోపాల్ పాల్గొన్నారు.

ఆలయానికి మైక్‌సెట్ బహూకరణ

మడికొండ: 46వ డివిజన్ మడికొండ ఎస్సీ కాలనీలోని అభయంజనేయ స్వామి ఆలయానికి మైక్‌సెట్‌ను కార్పొరేటర్ మునిగాల సరోజన బహూకరించారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు బొల్లికొండ వినోద్, మునిగాల కరుణాకర్, శ్రీకాంత్, వస్కుల దేవేందర్, గడ్డం శ్రీనివాస్, వస్కుల రమేష్, కుమార్ బాబు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బండి సంజయ్‌కు పరామర్శ

హన్మకొండ: బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, ఎంపీ బండి సంజయ్‌కుమార్, వారి కుటుంబ సభ్యులను కరీంనగర్ జ్యోతినగర్‌లో బీజేపీ హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ, జిల్లా నాయకులు బుధవారం పరామర్శించారు. బండి సంజయ్ అత్త చిట్ల వనజ ఇటీవల మృతిచెందారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్, నాయకులు దేశిని సదానందం గౌడ్, అర్చన, మధుసూదన్‌రావు, మాచర్ల కుమార్ గౌడ్, కేతిరెడ్డి విజయలక్ష్మి, పుల్యాల రవీందర్‌రెడ్డి, చల్లా జైపాల్ రెడ్డి, కందగట్ల సత్యనారాయణ, రామచంద్రారెడ్డి, ఆకుల శ్రీకాంత్, పృథ్వీరాజుగౌడ్, శ్రీకాంత్, నర్మెట్ట శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

డివిజన్ పద్మశాలి కమిటీ ఎన్నిక

నయీంనగర్: తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షుడిని ఎన్నుకోవడానికి రాష్ట్ర వ్యాప్తంగా కమిటీలు ఏర్పాటు చేస్తున్నట్లు హనుమకొండ జిల్లా అధ్యక్షుడు చందా మల్లయ్య తెలిపారు. అందులో భాగంగా 5, 6వ డివిజన్ పద్మశాలి కమిటీలను బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. 5వ డివిజన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి, కోశాధికారులుగా బింగి లక్ష్మీనారాయణ. బింగి శ్రీనివాస్, బింగి సురేష్, 6వ డివిజన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి, కోశాధికారులుగా తౌటం విజేందర్, పాశికంటి సత్యప్రకాష్, తౌటం సమ్మయ్య, ఉపాధ్యక్షులు, జాయింట్ సెక్రటరీలు, ఈసీ మెంబర్లను ఎన్నుకున్నారు.

భూ ఆక్రమణదారులపై కేసు నమోదు

ఖిలా వరంగల్: ఎనిమిది మంది భూ ఆక్రమణదారులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సాంబయ్య తెలిపారు. ఆయన కథనం ప్రకారం వరంగల్‌కు చెందిన తూముల వేణుగోపాల్ అనే వ్యక్తి వరంగల్ 41వ డివిజన్ మట్టికోట సమీపంలోని విశ్వనాథకాలనీలో సమత సొసైటీ చేసిన ప్లాటును కొనుగోలు చేశారు. చెదిరిన హద్దులు తిరిగి ఏర్పాటు చేసుకునేందుకు భూమి వద్దకు రాగా, తనదే భూమి అంటూ మరో వ్యక్తి తెలిపారు. విక్రయించిన భూమిని తిరిగి పట్టాదారుల ప్రమేయంతో ఇతరులకు బ్రోకర్లు విక్రయించినట్లు పోలీసుల విచారణలో తేలింది. భూ బాధితుడు తూముల వేణుగోపాల్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

బాల్య వివాహాలు అరికట్టేందుకు చట్టాలు



అవగాహన కల్పిస్తున్న ప్రభాకర్

కాజీపేట: బాల్య వివాహాల నివారణకు ప్రత్యేక చట్టాలు ఉన్నాయని, ఈక్రమంలో చైల్డ్‌లైన్ సిబ్బందికి ప్రతీఒక్కరు సహకరించాలని జిల్లా టీం మెంబర్ బెజ్జంకి ప్రభాకర్ కోరారు. కాజీపేట 63వ డివిజన్ జూబ్లీ మార్కెట్ ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో చైల్డ్‌లైన్ ఆధ్వర్యంలో బుధవారం ఏర్పాటు చేసిన 1098 టోల్‌ఫ్రీ నంబర్ ఆవశ్యకతపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం రాజేంద్రం, బి.నర్సింహ, బి.శ్రీనివాసరావు, వీరాస్వామి, బాలు, పద్మావతి, అనిత పాల్గొన్నారు.